US – 158

# II Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.H.M./B.C.A./B.Sc. (FAD) Examination, May 2017
## (Freshers + Repeaters) (CBCS) (2014-15 and Onwards)
## LANGUAGE TELUGU – II
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours | Max. Marks : 70

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. (10×1=10)

1) పోతన రచించిన గ్రంథము.
   1) ఆంధ్ర మహాభారతము
   2) ఆంధ్ర మహాభాగవతము
   3) రంగనాథ రామాయణము
   4) హర విలాసము

2) 'ఇందీవరాక్షుడు' పద్యభాగమును రచించినది.
   1) అల్లసాని పెద్దన
   2) నంది తిమ్మన
   3) తిక్కన
   4) నన్నయ

3) కంకంటి పాపరాజు కాలము
   1) 16 వ శతాబ్దము
   2) 17 వ శతాబ్దము
   3) 15 వ శతాబ్దము
   4) 18 వ శతాబ్దము

4) 'సత్కీరుడు' పద్యభాగము, గ్రహింపబడిన గ్రంథము.
   1) మను చరిత్ర
   2) వసు చరిత్ర
   3) శ్రీకాళహస్తి మహాత్మ్యము
   4) కళాపూర్ణోదయము

5) దేవులపల్లి కృష్ణశాస్త్రి బిరుదము
   1) పద్మభూషణ
   2) పద్మ విభూషణ
   3) మహాకవి
   4) పద్మశ్రీ

6) 'నాదసుధారసము' ఎందుండి గ్రహింపబడినది.
   1) వేమన
   2) మీరాబాయి
   3) సారస్వతా లోకము
   4) తారాదేవి

7) 'నన్నయ–చిన్నయలు' పాఠ్యభాగకర్త.
   1) అనంతకృష్ణ శర్మ
   2) క్రొత్త సత్యనారాయణ చౌదరి
   3) దేవులపల్లి
   4) మల్లంపల్లి

P.T.O.

8) సంస్కృతాంధ్రములు రెండును ఈ యుగమున మహారాజుల ఎత్తు చేతుల బిడ్డలయినవి.

1) కృష్ణరాయల యుగము 2) కాకతీయుల యుగము

3) రెడ్డి యుగము 4) తిక్కన యుగము

9) "తలచుట్టు వాఱ గన్నులు గలిగిన బద్యంబు దప్పుగాదన వశమే" ? అని చెప్పినది.

1) నన్నయ 2) నత్కీరుడు

3) తిక్కన 4) శ్రీనాథుడు

10) ఇందీవరాక్షుని కుమార్తె

1) మేనక 2) తిలోత్తమ

3) మనోరమ 4) రంభ

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×4=12)**

1) ఏ నరునకు బరవిద్యాధీనత భూపాల సభల దేజము గలదే ?

2) కొనల మెలంగెద, మేను గలంత కాలమున్.

3) రావే! కరుణింపవే! తలపవే! శరణార్థిని నన్నుగావవే!

4) నగరంలో ప్రతిధ్వనీ నరాలను కదిలిస్తుందీ, తెంపుతుందీ.

5) ఆయిర్వురి కీర్తి మూర్తికి అవి దీపస్తంభములు.

III. ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి ఒక దానికి గద్యభాగము నుండి ఒక దానికి సమాధానము వ్రాయునది. **(2×8=16)**

పద్యభాగము

1) సీతా లక్ష్మణుల సంవాదము వివరించునది.

2) గజేంద్రుని మొఱ వివరించునది.

గద్యభాగము

3) రావి చెట్టు ప్రాముఖ్యతను వివరించునది.

4) రెడ్డి రాజుల సాహిత్యాభిరుచిని పేర్కొనునది.

IV. ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **రెండింటికి** గద్యభాగము నుండి **రెండింటికి** సంక్షిప్తముగా సమాధానములు వ్రాయునది. **(4×3=12)**

పద్యభాగము

1) హరద్విజునకు రాజసభలో జరిగిన అవమానమును పేర్కొనునది.

2) ఇందీవరాక్షుడు ఆయుర్వేద విద్య నెట్లు అభ్యసించెను ?

3) సీతా రాముని తలచుచు దుఃఖించిన విధము వివరించునది.

గద్యభాగము

4) త్యాగయ్య గాన కళా విశేషములను వివరించునది.

5) నన్నయ చిన్నయల సామ్యమును వివరించునది.

6) రెడ్డియుగమునకు పూర్వము సంస్కృత భాషా ప్రాశస్త్యము వివరించునది.

V. ఈ క్రింది పద్యములలో ఒక దానికి **భావము** వ్రాయునది. (1×5=5)

1) ఇంతకు బూని వచ్చి వచియింపక పోదునె ? విన్ముతల్లి ! దు
శ్చింతులు దైత్యుచేబడిన సీతను గ్రమ్మఱ నేలుచున్నవా
డెంతవిమోహి రాముడని యెగ్గులు పల్కిన నాలకించి భూ
కాంతుడు నిందజెంది నిను గానలలోపల డించిరమ్మనెన్.

2) అలవైకుంఠ పురంబులో నగరిలో నామూల సౌధంబు దా
పల మందార వనాంత రామృత సరః ప్రాంతేందు కాంతో పలో
త్పల పర్యంక రమావినోదియగు నాపన్న ప్రసన్నుండువి
హ్వల నాగేంద్రము పాహి పాహియన గుయ్యాలించి సంరంభియై.

VI. a) ఈ క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. (3×3=9)

1) నీరాశ
2) తప్పువట్టి
3) నిట్టూర్పు
4) అగ్గజేంద్రుడు
5) ఊరకయుండిరి.

b) ఈ క్రింది పద్యపాదమునకు **గణవిభజన** చేసి **యతిని** గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది. (1×3=3)

ఏ కరణిందరింతు ? నికనెన్నడు చూచెద వెండిగుబ్బలిన్.

c) ఈ క్రింది పద్యమునందలి **అలంకారమును** వివరించునది. (1×3=3)

అల్లలన యతని వచనము
లెల్లన్ విని, మొదలునఱుక నించుకవడిలో
డ్రెళ్ళెడి కదళిక వలె' హా
తల్లీ! యని బెట్టు సొరగి ధరపై బడియెన్.